# SCHOOL TO SCHOOL PROGRAMME

## Spanish School: CEIP REIS CATOLICS

## Indian School: NEMAKALLU SCHOOL

Queridos amigos/as de la escuela de CEIP REIS CATOLICS:

Somos los estudiantes del colegio de Nemakallu que escribimos con mucho cariño. Aquí estamos muy bien y esperamos que vosotros también lo estéis. Estamos muy contentos de escribiros otra vez.

A través de esta carta queremos contaros sobre "LOS FESTIVALES Y TRADICIONES" de la India. La India tiene una historia larga en cultura y tradiciones. Las tradiciones son como tesoros guardados para nosotros y queremos mantenerlas y que sean herencia para nuestros descendientes. Cada persona obtiene las tradiciones por sus padres, sus familias... el lugar de nacimiento. La tradición depende de la lengua, de la manera de hablar, la manera de vivir, los hábitos de comida, el vestuario, el arte, el comportamiento y la cultura. Los festivales enseñan las tradiciones a las generaciones en la India. Los festivales están divididos en tres tipos: Festivales religiosos, festivales locales y festivales nacionales. La India es muy famosa por su diversidad: hay hindús, musulmanes, cristianos, budistas, jainistas ysikhs. Cada uno de ellos sigue sus tradiciones. El festival de cualquiera de ellos esconde un buen mensaje y enseña buenas cosas. También nos enseñan a olvidar las castas y religiones y a vivir juntos con felicidad. Maha Bharatham, Ramayanam y Bhagavathgeeta son libros sagrados para los hindús. El Corán es el libro sagrado para los musulmanes y la Biblia lo es para los cristianos. Aunque viven muchas religiones encontramos ante todo musulmanes, cristianos e hindús. A parte de celebrar sus festivales ellos celebran también las fiestas locales y las nacionales. Sankranthi (la recogida de la cosecha), Ugadi (el años nuevo para los hindus), Vinayakachavithi (el cumpleaños de Ganesh), Dasara (la fiesta de Dios Durgadevi), Deepavali (la fiesta de velas), Sreeramanovami (el cumpleaños de Dios Rama) y Krishnastami (el cumpleaños de Dios Krishna). Ramadan y Bakrid es celebrado por los musulmanes. La Navidad la y Semana Santa es celebrada por los cristianos.

EL FESTIVAL DE SANKRANTHI:

Este festival se celebra en enero. Normalmente celebramos los festivales según el calendario lunar. La fiesta Sankranthi dura 3 días. La celebración depende de la llegada del sol. El sol entra en capricornio, el signo del cambio. A capricornio lo llamamos Sankranthi. El primer día lo llamamos BHOGI; el segundo día lo llamamos SANKRANTHI y el tercer día lo llamamos KANUMA.

BHOGI: Este día nos levantamos temprano, cantando y disfrutando hacemos fuego y tiramos las cosas usadas o antiguas en él. Haciendo estas cosas creemos que desaparecen la mala energía o la mala suerte. Este día echamos ciruelas encima de las cabezas de los niños. Limpiamos el suelo delante de nuestras casas con excremento de vaca o búfalo. Luego ponemos rangoli (mandala) con muchos colores y ponemos 3 puñaditos de excremento en el centro de mandala; echamos flores, polvo rojo y polvo amarillo en mandala. Estrenamos ropa, preparamos comida especial y la ponemos delante del Dios para bendecirla. Luego comemos.

MAKARA SANKRANTHI:

Este día jugamos con las cometas y las mujeres participan en la competición de rangolis (mandala). Recogemos todas las cosechas para esta fiesta. Aquí ofrecemos todos los cereales a otras personas, pues si ofrecemos las cosas, dicen nuestras creencias, tendremos prosperidad en el futuro.

KANUMA:

Creemos que los animales son los Dioses y por eso los decoramos y les hacemos una ofrenda. Si hacemos esto crecemos en prosperidad. Este día organizamos una competición de bueyes y gallos.

EL FESTIVAL DE UGADI:

Con esta fiesta empieza el año nuevo para los hindús. Es el día en el que empezamos a contar el ciclo de las estrellas.

El ugadi viene derivado de Yugadi. Este día limpiamos la casa, duchamos y ponemos la ropa nueva. Empezaremos las cosas nuevas.

Este día preparamos una comida sagrada que tiene 6 ingredientes: sal, tamarindo, azúcar moreno (panela), flores del neem (amargo), trocitos de mango, polvo chile (pimiento) y guayaba. Preparamos una comida especial. Colgamos las hojas del mango y flores delante de las puertas. Los niños cuelgan columpios en los árboles y juegan mucho.

LA FIESTA DASARA:

Había un Demonio llamaba Mahishasura. Tenía el deseo de ganar 3 mundos. Por lo tanto, tuvo una penitencia y pedía al Dios Bramha un regalo para que no muera en las manos de los hombres. Dios Bramha estuvo de acuerdo con su deseo. Después de conseguirlo el demonio solía torturar a la gente. Los Dioses Bramha, Vishnu, Maheswara crearon a una mujer y le dieron sus armas: arma de diamante,rueda de sudharshana (chakrasudarshana) tridente y le dieron un león como vehículo. Esta señora la llamamos Sthreesakthi (el poder de la mujer). Ella hizo una guerra con el demonio 9 días y le mató. Para la identidad de la victoria el día decimo celebramos Dasara. Este día hacemos una ofrenda al árbol Jammi. Nueve días decoramos a la Diosa en diferentes formas. El día 9 hacemos una ofrenda a todas las armas que tenemos en nuestras casas.

DEEPAVALI:

Esta fiesta celebramos en noviembre en el día luna de nueva. Ponemos una línea de velas. Antiguamente había un diablo llamaba Narakasura. Solía torturar a la gente. El conseguía un regalo del Dios para que pueda morir solo en los manos de una mujer. Finalmente el murió por una mujer en el día luna nueva. Este día decoramos las casas con las velas. La vela identifica la prosperidad. A partir de las velas jugamos con los fuegos artificiales. Este día rezamos a la Diosa Mahalakshmi.

VINAYAKA CHAVITHI:

Esta fiesta es muy especial en los festivales de los hindús. Es el cumpleaños de Genesh que es el hijo de Diosa Parvathi y Dios Shiva.

Hacemos las estatuas de Dios Ganesh en diferentes formas con el barro. Haciendo pooja, Las colocamos en nuestros barrios hasta diez días. Luego las llevamos al rio. Todo el país celebra esta fiesta y también celebramos Sreeramanovami, Krishnastami y Sivarathri a nivel del país.

Los musulmanes se celebran Ramadan, Bakridy Id-ul-fither. Se celebra con mucha devoción. En el mes de Ramadan los musulmanes hacen iniciaciones de ayuno y rezan al Dios. Esta es su tradición. Ramdan significa es nombre del mes. La gente lo que no sabe de esto llaman "Ramzan". Realmente hay que decir la palabra Ramadan. El Corán nació en este mes. Cualquier fiesta que celebramos tiene un mensaje escondido. Según el calendario de musulmanes Ramdan es el noveno mes. Este es el mes sagrado. Durante al mes los musulmanes con muy buena disciplina ayunando, ofreciendo las cosas pasan el tiempo.

El día 25 de diciembre los cristianos se celebran la Navidad. Este día decoran las casas. Ponen el árbol de navidad en las casas. Este día los cristianos van a la iglesia para rezar al Dios, luego comen con sus amigos y con sus familiares.

Todo el mundo de nuestro País celebra las fiestas nacionales: el 15 de agosto (el día de la Independencia), el 26 de enero (el día de la República), el 2 de octubre (el cumpleaños de Gandhi), el 5 de septiembre (el día de los maestros) y el 14 de noviembre (el cumpleaños de Nehru). Estos días izamos la bandera, cantamos himno nacional y repartimos dulces a los niños. A partir de estos festivales los musulmanes y hindus celebran las fiestas locales como moharam, jathara, rathotsavam etc.

A partir de los festivales tenemos muchas tradiciones. Según la tradición hindú celebramos la pedida de la mano delante de nuestros familiares. El día de la boda los padres de la novia limpian los pies del novio. Este día el novio ata la medalla de oro en cuello de la novia con tres nudos. Ponemos comino y panela encima de las cabezas de los novios. Echamos arroz mezclado con polvo amarillo encima de

ellos. Las bodas de musulmanes hacen el mismo sistema tapada. Este día hacen una promesa poniendo las manos encima del Corán delante de los líderes religiosos. Los cristianos también delante de los líderes religiosos hacen las bodas según el sistema de biblia. Este día los novios cambian los anillos.

Hay muchas costumbres y tradiciones en la India. Hacemos rondas en el templo, ofreciendo aartis al Dios, echamos agua delante de nuestras casas, ponemos rangoli (mandala), encendemos velas delante del dios en nuestras casas. Durante las fiestas colgamos las hojas del mango delante de las puertas y ayunamos durante los tiempos de eclipse. Hacemos ofrendas a las plantas del neem, Thulasi, Ravi y Jammi. Colgamos espantapájaros delante de las casas para quitar mal de ojo. Hacemos pooja a las armas y decoramos a los animales.

Según nuestras tradiciones las mujeres llevan pulseras de cristales, las casadas ponen los anillos de plata a los pies, ponen bindi en frente de la cabeza, rompemos cocos en los templos y durante las bodas los novios se ponen la ropa de seda. Haciendo ofrenda inauguramos casas. Celebramos las fiestas de rapar el pelo, ceremonias de nombramiento, cumpleaños etc...

Estamos muy contentos de compartir esta información con vosotros.

Con cariño,

Los estudiantes del colegio de Nemakallu.

# School TO SCHOOL

CEIP REIS CATOLICS

వేముకల్లు స్కూలు మిత్రులు స్కూలు మిత్రులకు వ్రాయు ఉత్తరము.
ఇక్కడ మేమందరము క్షేమంగా ఉన్నాము. అక్కడ మీరు కూడా క్షేమంగా
ఉండాలని కోరుకుంటున్నాము. ఈ ఉత్తరం ద్వారా మరోకసారి మీతో
సమాచారాన్ని పంచుకునే అవకాశం కలిగినందుకు చాలా సంతోషిస్తున్నాము.
ఈ ఉత్తరం ద్వారా భారతదేశంలోని "పండుగలు మరియు సాంప్రదాయాలు"
గురించి తెలియజేస్తున్నాము. భారతదేశంలో సంస్కృతి సంప్రదాయాలకు
సుదీర్ఘ చరిత్ర ఉంది. సాంప్రదాయాలు మనకోసం పొందుపరిచిన నిధుల వంటివి.
వాటిని చెక్కు చెదరకుండా తమ వారసత్వాన్ని అందిస్తూ, ఔన్నత్యాన్ని
చాటి చెబుతుంది. ప్రతి మనిషికి సాంప్రదాయాలు వారికి జన్మనిచ్చిన
తల్లిదండ్రులు, తన కుటుంబం, పుట్టి పెరిగిన ప్రాంతం, పెరిగిన వాతావరణం
వీటి అలవడులున్నాయి. సాంప్రదాయాలు అనునవి మాట్లాడే భాష, మాట తీరు
ఆహారపు అలవాట్లు, జీవన విధానం, ధరించే దుస్తులు, కళలు కట్టుబొట్లు,
మతాచారాలు, సభ్యత, సంస్కారం నడవడికలపై ఆధారపడి మనుగడ
సాగిస్తుంది. ముందు తరాల వారికి సాంప్రదాయాలను అందించడానికి
తోడ్పడుతున్నవి భారతీయ పండుగలని చెప్పవచ్చును. సాధారణంగా మత
పరమైన పండుగలను, స్థానిక పండుగలను మరియు జాతీయ పండుగలను
జరుపుకుంటాము. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంగా
పేరుగాంచినది. భారతదేశంలో అనేక మతాలవారు అనగా హిందూ, ముస్లిం.
క్రైస్తవ, బౌద్ధ, జైన, సిక్కు మొదలైన మతాలవారు నివసిస్తూ. వారి వారి
సాంప్రదాయాలకు అనుగుణంగా భక్తి శ్రద్ధలతో పండుగలను జరుపుకొంటారు.
ఏ మతాలకు సంబంధించిన పండుగలైనా వాటి వెనుక గొప్ప సందేశం

దాగి ఉంది మానవాళి హితాన్ని బోధిస్తున్నాయి. అవి జాతి, కుల, మత వర్గ భేదాలను మరచి అందరూ ఏకత్వంగా ఉంటూ, ఆనందంగా, శాంతియుతంగా జీవనం గడుపటానికి దోహదం చేస్తాయి. హిందువుల పవిత్ర గ్రంధాలు మహాభారతం, రామాయణం మరియు భగవద్గీత. ముస్లింలు "ఖురాన్"ను క్రైస్తవులు "బైబిల్"ను తమ పవిత్ర గ్రంథంగా భావిస్తారు.

భారత దేశంలో అనేక భిన్న మతాల వారు నివసిస్తున్నప్పటికీ, ముఖ్యంగా హిందువులు, ముస్లింలు మరియు క్రైస్తవులు జరుపుకునే ప్రధాన పండుగల లో పాటు అందరూ సమ్మిళితంగా. హిందువులు జరుపుకునే జాతీయ పండుగలు మరియు స్థానిక పండుగలను గురించి తెలియజేయుటకు మాకు చాలా సంతోషంగా ఉంది. హిందువులు జరుపుకునే పండుగలలో ముఖ్యంగా సంక్రాంతి, ఉగాది, వినాయక చవితి, దసరా, దీపావళి, శ్రీరామనవమి మరియు కృష్ణాష్టమి జరుపుకొంటారు. ముస్లింలు రంజాన్, బక్రీద్, క్రైస్తవులు క్రిస్మస్, గుడ్ ఫ్రైడే, ఈస్టరు పండుగలను భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారు.

సంక్రాంతి పండుగ :-

ఈ పండుగను ప్రజలు జనవరి నెలలో ఆనందోత్సాహాలలో మూడు రోజుల పాటు జరుపుకునే తెలుగు పండుగ ఇది. సంక్రాంతి పండుగ సూర్యగమనం ఆధారంగా జరుపుకొంటాం. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించడాన్ని సంక్రమణం అని. ఈ సంక్రమణాన్నే "సంక్రాంతి" అని అంటారు. మొదటి రోజు 'భోగి' గాను, రెండవ రోజును సంక్రాంతి గాను, మూడవ రోజును 'కనుమ' గాను జరుపుకుంటారు.

భోగి :- ఈ రోజున ఇంటిలోని పాత వస్తువులను వేకువ జామునే నిద్ర లేచి భోగి మంటలలో వేసి కాల్చుతూ పాటలు పాడుతూ ఆనందంగా గడుపుతారు. ఇలా భోగి మంటలు వేయడంవల్ల దురదృష్టాలు తొలగి పోతాయని నమ్మకం. ఆ రోజు పిల్లలు తల పై భోగి పళ్ళను

తొగసి స్నానం చేయిస్తారు. ఉదయాన్నే ఇంటి ముంగిళ్ళలో ఆవు పేడలతో అలికి రంగురంగుల ముగ్గులు వేసి ఆవు పేడలతో చేసిన గొబ్బెమ్మలను ఉంచి, పసుపు కుంకుమలు చల్లి పుష్పాలలతో అలంకరిస్తారు. పిల్లలు, పెద్దలు క్రొత్త బట్టలు వేసుకొని ఇంట్లో చేసిన పిండి వంటలను దేవునికి ప్రసాదంగా పెట్టి భక్తి శ్రద్ధలతో పూజించిన తర్వాత భోజనం చేసి ఆనందంగా గడుపుతారు.

మకర సంక్రాంతి :- ఈ రోజు పిల్లలు గాలి పటాలు ఎగుర వేయడం, మహిళలు రంగు రంగుల ముగ్గుల పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. ప్రజలు ఈ పండుగ నాటికి క్రొత్త పంటలు ఇంటికి రావడంలో ధాన్యం, వస్త్రాలు, నువ్వులు దుంపలు వేరుసెనక్కాయలు, చెరుకు మొదలగునవి దానం చేస్తారు. స్త్రీలు పసుపు, కుంకుమ, నువ్వుల పిండులు, వస్త్రాలు, వెన్నదానం చేయడం ద్వారా సకల సంపదలు పొందుతారని నమ్మకం.

కనుమ :- ఈ రోజున పశువులను లక్ష్మి స్వరూపులుగా భావించి, వాటిని అందంగా అలంకరించి పూజిస్తారు. ఇలా చేయడం వల్ల ఇంట్లో సంపదలు వృద్ధి చెందుతాయని నమ్మకం. ఈ రోజున ఎద్దుల పందాలు, కోళ్ల పందాలు కూడా నిర్వహిస్తారు.

ఉగాది పండుగ :- ఉగాది పండుగ తెలుగు సంవత్సరం మొదటి నెల అయిన చైత్ర మాసం మొదటి రోజున జరుపుకుంటారు. నక్షత్ర గమనాన్ని లెక్కించి ప్రారంభించే రోజు. ఉగాది అనే పదం యుగాది అనే పదం నుండి వచ్చింది. నూతన ఉత్సాహంలకు నాంది. ఈ తెలుగు వారి ఉగాది పండుగ. ఈ రోజున క్రొత్త బట్టలు ధరించడం జరుగుతుంది. ఈ రోజున క్రొత్త పనులను

ప్రారంభిస్తారు. ముఖ్యంగా ఈ రోజున ఉగాది పచ్చడిని తీపి-పులుపు, ఉప్పు-కారం, చేదు-వగరు, బెల్లం, చింతపండు, వేపపూత-మామిడికాయలు కలిపి తయారు చేసిన పదార్థాన్ని ప్రసాదంగా తీసుకుంటారు. పిల్లలు-పెద్దలు కొత్త బట్టలు ధరించి, పిండివంటలు తయారు చేసి, కుటుంబ సభ్యులందరూ కలిసి భుజించి, సంతోషంగా గడుపుతారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు పూలతో అలంకరిస్తారు. పెద్ద పెద్ద చెట్లకింద చెట్టుకు ఉయ్యాలలు వేసుకొని పిల్లలందరూ ఊగుతూ సంతోషంగా ఆనందంగా గడుపుతారు.

దసరా పండుగ : మహిషాసురుడు అనే రాక్షసుడు ముల్లోకాలను జయించాలనే కోరికతో బ్రహ్మ దేవుని కోసం తపస్సు చేసి మగవారి చేతిలో మరణం లేకుండా వరం ప్రసాదించమని కోరగా బ్రహ్మదేవుడు ఆయనకు ఆ వరం ప్రసాదించాడు. వానితో ప్రజలను తీవ్ర హింసలకు గురిచేస్తుండేవాడు. ఇది గమనించిన త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒక స్త్రీ రూపమును సృష్టించారు. ఇంద్రుని నుండి వజ్రాయుధం. విష్ణుమూర్తి నుండి సుదర్శన చక్రం శివుని నుండి త్రిశూలం ఆయుధాలుగా మరియు సింహమును వాహనంగా పొందిన ఆ స్త్రీ శక్తియే 'దుర్గామాత'గా అవతరించి మహిషాసురునితో 9 రోజులు యుద్ధం చేసి అతనిని వధించింది. ఈ విజయానికి చిహ్నంగా 10వ రోజున విజయదశమిని జరుపుకొంటారు. ఆ రోజు 'జమ్మిచెట్టు'ను పూజిస్తారు. ఆ తొమ్మిది రోజులు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి పూజిస్తారు. తొమ్మిదవ రోజు ప్రతి ఇంటిలోనూ వాడుతున్న వాహనాలు మరియు వివిధ పనిముట్లకు పూలతో అలంకరించి పూజలు చేస్తారు.

దీపావళి పండుగ :- దీపావళి పండుగ తెలుగు సంవత్సరాలలో ఆశ్వయుజ
మాసంలో అమావాస్య రోజున జరుపుకొంటారు. సాధారణంగా నవంబరు
మాసంలో వస్తుంది. దీపకాంతుల వెల్లువ దీపావళి పండుగ. దీపాల వరసయే
దీపావళి. పూర్వం నరకాసురుడనే రాక్షసుడు దేవతలను హింసించేవాడు.
నరకాసురుడు ఎవరి చేతిలోనూ చావు లేకుండా కేవలం ఒక స్త్రీ చేతిలో
మాత్రమే చనిపోయే విధంగా బ్రహ్మదేవునిలో వరం పొందాడు
నరకాసురుడు చివరకు సత్యభామ అనే దేవత చేతిలో ఆశ్వయుజ
చతుర్థి రోజున వధించబడినాడు. ఆ రోజును నరకచతుర్దశిగా
జరుపుకొంటాము. దీపావళి రోజున మట్టి ప్రమిదలలో దీపాలను
వెలిగిస్తారు. దీపం సౌభాగ్యానికి, సౌజన్యానికి ప్రతీక. దీపాలతో పాటు
బాణాసంచా కూడా కాలుస్తారు. దీపావళి రోజున 'మహాలక్ష్మి' అమ్మవారికి
పూజలు చేయడం జరుగుతుంది.

వినాయక చవితి :- వినాయక చవితి, భారతీయుల అతి ముఖ్యమైన
పండుగలలో ఇది ఒక పండుగ. పార్వతీ, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని
పుట్టిన రోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. ప్రజలు శ్రేయస్సు,
జ్ఞానం, సంపద మరియు విజ్ఞానం వృద్ధి చెందుతాయని నమ్ముతారు.
అందుకే గణేష్ చతుర్థి జరుపుకొంటారు. మట్టితో వినాయకుని విగ్రహం
తయారు చేసి పూజిస్తారు. పుర వీధుల్లో వివిధ రూపాలలో ఉన్న వినాయకుని
విగ్రహాలను ప్రతిష్టించి పూజిస్తారు. అయిదు లేక పది రోజుల తర్వాత
విగ్రహాలను ఆనందోత్సాహాలతో ఊరేగింపులతో తీసుకెళ్ళి నీటిలో నిమజ్జనం
చేస్తారు. ఈ పండుగను దేశంలోని అనేక ప్రాంతాలలో జరుపుకుంటారు.
ఇవే కాకుండా శ్రీరామనవమి, కృష్ణాష్టమి, శివరాత్రి మొదలగు పండుగలను

దేశవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.

ముస్లిములు జరుపుకునే పండుగలలో ముఖ్యమైనవి రంజాన్, బక్రీద్, ఈద్-ఉల్-ఫితర్. ఈ పండుగలను ముస్లిం సోదరులందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మతస్తులందరూ నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి నమాజ్ (ప్రార్థన) చేసుకోవడం వారి సాంప్రదాయం. "రమదాన్" అనేది ఒక నెల. చాలా వరకూ తెలియని వాళ్ళు "రంజాన్" అని అంటారు. వాస్తవానికి "రమదాన్" అని పిలవాలి. ముస్లిముల పవిత్ర గ్రంథమైన "ఖురాన్" ఈ మాసంలోనే అవతరించింది. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే... దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది. ఇస్లామియ కేలండర్ లో తొమ్మిదవ నెల "రమదాన్" ముస్లిములు అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈ మాసంలో ముస్లిములు మంచి క్రమశిక్షణతో దానధర్మాలు చేస్తూ ఉపవాసం పాటిస్తూ సాంప్రదాయబద్ధంగా గడుపుతారు. క్రైస్తవులు ప్రతి ఏటా డిసెంబర్ 25 వ తేదీన యేసు క్రీస్తు పుట్టిన దినం సందర్భంగా పండుగను ఆనందంగా జరుపుకొంటారు. ఆ రోజు ఇంటిని అందంగా అలంకరించుకొంటారు. ఇంట్లో క్రిస్మస్ ట్రీ పెట్టుకుంటారు. క్రిస్మస్ రోజు క్రైస్తవులందరూ చర్చికి వెళ్ళి భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేస్తారు. బంధు మిత్రులతో స్నేహితులతో కలిసి ఆనందంగా వివిధ రకాలైన వంటలు చేసుకొని విందు భోజనాలు ఆరగిస్తారు.

భారతదేశంలోని విభిన్న మతాలవారు అందరూ కలిసి జరుపుకునే పండుగలను "జాతీయ పండుగలు" అంటారు. వాటిలో ముఖ్యంగా స్వాతంత్ర్య దినోత్సవం ను ఆగస్టు 15 వ తేదీన, గణతంత్ర దినోత్సవం జనవరి 26 వ తేదీన, గాంధీజయంతి అక్టోబరు 2 వ తేదీన. ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబరు 5 వ తేదీన, నెహ్రూ

జయంతిని బాలల దినోత్సవంగా నవంబరు 14వ తేదిన జరుపుకుంటారు.
ఈ పండుగల సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి గీతాలను ఆలపించి
పిల్లలలో జాతీయతా భావాన్ని పెంపొందించటంలో పాటు పిల్లలందరికీ మిఠాయిలు
పంచుతారు. పై పండుగలలో పాటు స్థానిక పండుగలైన మొహర్రం పండుగలను
హిందూ ముస్లిం సోదరులు సమైక్యంగా కలిసి జరుపుకొంటారు. ఇవే కాకుండా
అందరూ కలిసి గ్రామ జాతరలు, రథోత్సవాలు జరుపుకొంటారు. ఈ పండుగలతో పాటు
భారతదేశంలో వారి వారి మత సంప్రదాయాల ప్రకారం కొన్ని కార్యక్రమాలు
జరుపుకొంటారు. హిందువుల సాంప్రదాయ ప్రకారం పెళ్లిళ్లు పెద్దలు నిశ్చయించిన
ముహూర్తానికి బంధుమిత్రుల సమక్షంలో జరుగుతుంటాయి. పెళ్లి కూతురి తల్లిదండ్రులు
వరుని కాళ్లు కడిగి కన్యాదానం చేయడం సాంప్రదాయంగా భావిస్తారు. పసుపు
తాడుతో పెళ్లి కుమారునితో పెళ్లి కుమార్తె మెడలో మూడు ముళ్లు వేయించడం
వధూవరుల తలలపై జీలకర్ర బెల్లం పెట్టి తలంబ్రాలు పోయించడం జరుగుతుంటాయి.
ముస్లిముల వివాహాలు పరదా పద్ధతిలో నిర్వహిస్తారు. వారి మత పెద్దల సమక్షంలో
ఖురాన్ పై ప్రమాణం చేయించి వధూవరులను జంటగా చేస్తారు. క్రైస్తవులు
కూడా వివాహాలను వారి మత పెద్దల ఆధ్వర్యంలో బైబిల్ ను అనుసరించి
వివాహ బంధం యొక్క విశిష్టతను తెలియజేస్తూ వధూవరులచే ఉంగరాలను
ధరింపజేసి ఆశీర్వదిస్తారు. భారతదేశ ఆచార సాంప్రదాయాలలో ముఖ్యంగా
దేవాలయాల్లో ప్రదక్షిణలు చేయడం. దేవుళ్లకు హారతులు ఇవ్వడం, ఇంటి
ముంగిట కళ్లాపి చల్లి ముగ్గులు పెట్టడం. ఇంట్లో దేవతారాధన చేయడం. పండుగ
రోజుల్లో ఇంటికి పచ్చని తోరణాలు కట్టడం. ప్రత్యేక సమయాల్లో ఉపవాసాలు
చేయడం. తులసి, రావి, జమ్మి, వేప, చెట్లకు పూజలు చేయడం. నాగారాధన
చేయడం. ఇళ్లకు దిష్టి బొమ్మలను కట్టడం, వాహనాలను పూజించడం,
ఆయుధ పూజ నిర్వహించడం. దేవుళ్లను రథాలపై ఊరేగించడం. ఎనుబోతులను

అలంకరించే పూజించడం మొదలైన సాంప్రదాయాలను పాటించడం జరుగుతుంది. మన పెద్దలు చేసిన ఆచార సాంప్రదాయాల ప్రకారం స్త్రీలు గాజులు ధరించడం, పెళ్లి అయిన మహిళలు కాళ్లకు మెట్టెలు ధరించడం. స్త్రీలు నుదుట కుంకుమ ధరించడం. ఆలయాలలో కొబ్బరి కాయలు కొట్టడం. పండుగలు, వివాహాలు సందర్భంగా స్త్రీలు, పురుషులు పట్టు వస్త్రాలు ధరించడం. గృహ ప్రవేశ ఉత్సవాలు, కేశఖండన, నామకరణ ఉత్సవాలు, ఉట్టెన గాజు వేడుకలు మొదలగునవి చేయడం భారతీయుల సాంప్రదాయంగా చెప్పవచ్చును.

చివరిగా పై విషయాలను పంచుకున్నందుకు సంతోషిస్తూ, చివరిగా స్నేహం కొనసాగాలని - కోరుకుంటున్నాము

ఇట్లు

నేమకల్లు సంఘం బడి విద్యార్థులు.

G. స్వప్న

ఉపాసన

నందు ప్రియ

సిరి వెన్నెల

వరుణ్ తేజ్

హేమ పాత్ర

స్నేహలత

ఉపాధ్యాయిని

మ ణి కం ఠ

నీ హారిక

రా ము


Sedimentation tank
storage tank
Home
chlorination tank
Filtration tank
VI th a class AKG-Akhil

M. Manikanta

M. Tejaswani

K. Niharika

M. Snehalatha

G. Hemavathi

M. Sohnosh

M. Saharshini

M. sandhya

M. Devi

G. Akhil

K. Rahul Balaji

T. Ramu

A. Varun Tej

M. [illegible]

J. Vasanthas

K. DHANush

K. siri Vennela

K. nandhu Priya

T. Manu Aswini

T. Upasana

G. swapna



M.Saharshini






Nam:- M.Devi





G. Hemavathi



M.sandhya


M.Tejaswani


M. Snehalatha


M. Snehalatha.



M. Sahashini



M. sandhya



M. MANi kanta


A. Varun tej





M. Saharshini


K. Nihaarika